# జిపిఎఫ్ నిబంధనలు

ఒక సంవత్సరము సర్వీసు గల ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిపిఎఫ్ చందాదార్లు అగుటకు అర్హులు. పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ 01.07.1984 నుండి "జనరల్ ప్రావిడెంట్ ఫండ్"గా మార్చ బడినది. జిపిఎఫ్ ఖాతా దార్లు క్రింది విధంగా నెలసరి చందా చెల్లించాలి.

| మూలవేతనం | చందా రేటు | |
|---|---|---|
| | ఎపిజిఎల్ఐ / పిఎల్ఐ ఎల్ఐసి కలిగియున్నవారు | ఇన్స్యూరెన్స్‌లేని వారు |
| ₹ 600/- వరకు | 3 శాతం | 9 శాతం |
| ₹ 600/- నుండి - 1000 | 4 శాతం | 10 శాతం |
| ₹ 1000/-ల పైన | 6 శాతం | 12 శాతం |

**వడ్డీ :** జిపిఎఫ్ నిల్వలపై 01.04.1984 నుండి 10 శాతం చొప్పున, 01.04.1985 నుండి 10 శాతం చొప్పున, 01.04.1986 నుండి 12 శాతం చొప్పున 01.04.2000 నుండి 11% చొప్పున, 01.04.2001 నుండి 9.5%, 01.04.2002 నుండి 9% చొప్పున, 01.04.2003 నుండి 8% చొప్పున, 01.04.2012 నుండి 8.6%చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

**చందా నిలుపుదల :** పదవీ విరమణకు ముందున్న 4 మాసములకు చందా నిలుపు చేయబడుతుంది. ఇది ఐచ్ఛికము గాదు, నిర్బంధము. ఈ కాలంలో అడ్వాన్సు మంజూరుగాని, అడ్వాన్సు వాయిదాల చెల్లింపుగాని అనుమతించబడవు.

**అడ్వాన్సు :** జిపిఎఫ్ నిల్వ నుండి ఈ క్రింది కారణాలపై అడ్వాన్సు పొందవచ్చును. ఈ తాత్కాలిక అడ్వాన్సు కనీసంగా `500గాని, మూడు నెలల వేతనము (పే)నకు మించని మొత్తంగాని ఇస్తారు. అయితే ఇది నిల్వలో సగం మొత్తాన్ని మించరాదు. 1. చందాదారునికి లేక అతనిపై అధారపడిన వారికి దీర్ఘకాలిక వ్యాధి సంభవించినప్పుడు, 2 సెకండరీ విద్యకంటే పై స్థాయి విద్య ఇతర దేశాలలో చదువుటకు, 3. మన దేశంలో 3 సంవత్సరాలకంటే మించిన ఉన్నత విద్యా కోర్సులు చదువుటకు, 4. ఉద్యోగి హోదానుబట్టి ఆచార సంబంధమైన వివాహము, కర్మ, ఉపనయనము, జన్మదినోత్సవాలు నిర్వహించుకొనుటకు, 5. తన విధి నిర్వహణలో ఎదురైన కోర్టు ఖర్చులు భరించుటకు.

**రికవరీ :** ఈ అడ్వాన్సును అభ్యర్థి కోరుకుంటే కనీసం 6 వాయిదాలకు తగ్గకుండాను లేని యెడల 24 వాయిదాలకు మించకుండాను వసూలు చేస్తారు. అర్థజీతం కంటే తక్కువ వేతనం పొందే నెలవులలోను, సబ్సిస్టెన్సు పొందే కాలంలోను ఈ రికవరీలు చేయరు. చివరి వాయిదా తీరకముందే మరల అడ్వాన్సు మంజూరు చేయవచ్చు. బకాయి మొత్తం కూడా కొత్త అడ్వాన్సుతో కలిపి వాయిదాలను నిర్ణయించి వసూలు చేస్తారు.

**పాక్షిక ఉపసంహరణ :** 20 సం॥ల సర్వీసు కాలముగాని,రిటైర్మెంట్‌గాని,రిటైర్మెంటుకు 10 సం॥లు ముందుగాని ఏదిముందు అయితే దానిననుసరించి ఈ నిబంధన క్రిందసొమ్ము పొందవచ్చు. దానికి ఈ క్రింది కారణాలుండాలి.

1. తనపై ఆధారపడిన పిల్లల ఉన్నత విద్యాభ్యాసనమునకు (కళాశాల స్థాయి విద్య), 2. పిల్లల పెండ్లి, ఉపనయనము మొదలగు వానికి, 3.ఇంటి నిర్మాణము, రిపేర్లు, స్థలం కొనుగోలు నిమిత్తం, లేదా వానికయిన అప్పులు తీర్చుటకు, 4. వైద్య చికిత్స కొరకు.

పై కారణాలకు నిల్వ ఉన్న సొమ్ములో సగానికి మించకుండా, మూడు నెలల జీతమునకు తగ్గకుండా కారణములనుబట్టి 3 నెలలు, 6 నెలలు, 10 నెలలు జీతము వరకు మంజూరుచేయవచ్చు. ప్రతి కారణమునకు వేర్వేరు మొత్తాలు నిర్ణయించబడినవి.

**పూర్తి చెల్లింపు :** ఉద్యోగి సర్వీసు నుండి వైదొలిగినా, తొలగించబడినా, పదవీ విరమణచేసినా జిపిఎఫ్ నిల్వ సొమ్ము పూర్తిగా చెల్లించబడుతుంది.

**నామినేషన్ :** ఉద్యోగి సర్వీస్‌లో వుండగానే విధిగాతన మరణానంతరం జిపిఎఫ్ సొమ్ము ఎవరెవరికి ఎంతెంత మొత్తం చెందవలెనో ఒకరికిగాని అంతుకుమించిగానీ-నామినేషన్ యివ్వాలి. పాత నామినేషన్‌ను రద్దు చేసుకుంటూ, తాజా నామినేషన్‌ను ఎప్పుడైనా ఇవ్వవచ్చు. నామినేషన్ ఇవ్వకుండా చనిపోతే వారసత్వ హక్కుగల కుటుంబ సభ్యులకు సమాన భాగాలలో చెల్లిస్తారు.

**నిర్వహణ :** పంచాయితీరాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల ఈ నిధిని జిల్లా పరిషత్ ఆధ్వర్యంలోనే ఉంచారు. తాత్కాలిక అడ్వాన్సులు, పాక్షిక ఉపసంహరణలు అన్నీ వారే చూస్తారు. అయితే వాటిని మంజూరు చేసే అధికారం హెడ్మాష్టర్లకు దఖలు పరచబడింది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఈ నిధి ఏజి ఆధ్వర్యంలో వుంటుంది..

**బూస్టర్ స్కీము :** ఉద్యోగి చనిపోవుటకు ముందున్న 3 సం॥ల కాలములో పిఎఫ్ సరాసరి నిల్వకు సమానమైన మొత్తం (` 20వేలకు మించకుండా) చెల్లించబడుతుంది. కనిష్ఠ సరాసరి నిల్వ మొత్తం గజిటెడ్ వారైతే ` 4,000లు, నాన్ గజిటెడ్ ` 3000 లాస్ట్ గ్రేడ్ వారైతే `1000లు వుండాలి. 5 సం॥ల కనిష్ఠ సర్వీసు వున్నవారే అర్హులు.

**గమనిక :** 01.09.2004 తదుపరి నియామకము పొందువారికి ఈ జిపిఎఫ్ నిబంధనలు వర్తించవు.కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ మాత్రమే వర్తిస్తుంది.

# సిసిఏ నిబంధనలు

రాష్ట్ర సివిల్ సర్వీసులకు చెందిన ఉద్యోగులందరికీ ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ (క్లాసిఫికేషన్, కంట్రోలుఅండ్ అప్పీల్) రూల్సు, 1991 వర్తిస్తాయి. ప్రొవిన్షియలైజేషన్ చేయబడినందున పంచాయితీరాజ్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఈ నిబంధనలువర్తిస్తాయి.

**వర్గీకరణ (Classification) :** రాష్ట్ర సివిల్ సర్వీసు ఉద్యోగులు 1. రాష్ట్ర సర్వీసులు, 2. సబార్డినేట్ సర్వీసుల క్రింద వర్గీకరించబడుదురు.

**అజమాయిషీ (Control) :** ఉద్యోగి తన విధి నిర్వహణలో నిర్లక్ష్యము, లేక ఉపేక్ష వహించిన సందర్భములలో ఈ క్రింది క్రమశిక్షణా చర్యలు తీసికొనబడును.

**ఎ) స్వల్ప దండనలు :** 1. అభిశంసన, 2.పదోన్నతి నిలుపుదల, 3. ప్రభుత్వమునకు కలిగిన ఆర్థిక నష్టమును రాబట్టుట, 4. ఇంక్రిమెంట్లు నిలుపుదల, 5. సస్పెన్షన్.

**బి) తీవ్ర దండనలు :** 1. సీనియార్టీ ర్యాంకును తగ్గించుట లేక క్రింది పోస్టునకు /స్కేలునకు తగ్గించుట. 2. నిర్బంధ పదవీ విరమణ, 3. సర్వీసు నుండి తొలగించుట **(Removal)** 4.బర్తరఫ్ **(Dismissal)**

(సర్వీసు నుండి తొలగించబడిన ఉద్యోగి భవిష్యత్తులో తిరిగి నియామకం పొందుటకు అర్హుడు. కాని డిస్మిస్ చేయబడిన ఉద్యోగి భవిష్యత్ నియామకమునకు అర్హుడు కాదు)

**దండనలు విధించు అధికారము :** సాధారణంగా నియామకపు అధికారి లేక సంబంధిత ఉన్నతాధికారి పైన పేర్కొనిన స్వల్ప దండనలతోపాటు తీవ్ర దండనలను కూడా విధించవచ్చు. జిఓ.నం. 538, తేది. 20.11.1998 ప్రకారం ఆం.ప్ర. స్కూల్ ఎడ్యుకేషన్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనలలోనిఉపాధ్యాయ క్యాడర్లందరికీ **(Non-Gazetted)** జిల్లా విద్యాశాఖాధికారి నియామకాధికారై వున్నారు. జిఓ.నం. 505, తేది. 16.11.1998 ప్రకారం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎంఇఓలు, డైట్ లెక్చరర్లకు పాఠశాల విద్య ప్రాంతీయ డైరెక్టరు క్లాస్ **III** వారికి **DSE** ఆపై వారికి ప్రభుత్వం నియామక అధికారులై వున్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకొను అధికారం నియామకాధికారులకు మాత్రమే యుండును. అయితే ఎంఇఓ, హైస్కూల్ హెడ్మాష్టర్లకు స్వల్ప దండనలు విధించు అధికారము డిఇఓలకు దఖలు చేయబడినది (జిఓ 40). **DEO, RJD** విధించినదండనలపై **DSE**గారికి అప్పీలు చేసుకోవాలి.

**దండనలు విధించు విధానము :** స్వల్ప దండనలు విధించు సందర్భములో ఉద్యోగిపై మోపబడిన అభియోగములను, శిక్షా చర్య తీసుకొనుటకు ప్రతిపాదనలను వ్రాత పూర్వకముగా ఉద్యోగికి తెలియజేయాలి. దానిపై ఉద్యోగి వివరణ యిచ్చుకొనుటకు అవకాశము ఇవ్వాలి.

తీవ్ర దండనలు విధించుటలో మాత్రం నిర్దిష్టమైన పద్ధతిని అనుసరించవలసియున్నది. 1. విచారణాధికారి నియామకం, 2. చార్జిషీటు యిచ్చుట, 3. ప్రతిపాదిత ఆరోపణలపై మౌఖిక లేక వ్రాత పూర్వక ప్రతిపాదనా వాఙ్మూలమును ఇచ్చుటకు ఉద్యోగికి అవకాశం కల్పించుట, 4.వివిధ సాక్ష్యములను రికార్డు చేయుట, 5. విచారణాధికారి నిర్ధారణలను పేర్కొనుట, 6. విచారణాధికారి నివేదికను ఉద్యోగి కందించి అతని ప్రాతినిధ్యమును తీసుకొనుట, 7.శిక్షించు అధికారి అంతిమ నిర్ణయం అనే విధానమును అనుసరించవలసి వున్నది.

**సస్పెన్షన్ :** తీవ్ర అభియోగములపై విచారణ జరుగుచున్నప్పుడు, లేక క్రిమినల్ అభియోగముపై దర్యాప్తు, లేక కోర్టు విచారణ జరుగుచున్నప్పుడు మాత్రమే ప్రజాహితం దృష్ట్యా ఒక ఉద్యోగిని సస్పెన్షన్‌లో వుంచవచ్చును. సస్పెన్షన్ ఉత్తర్వు ఉద్యోగికి అందజేయబడిన తేదీ నుండి మాత్రమే అమలులోనికి వచ్చును. ఉద్యోగికి 48 గంటలకు మించిన జైలు శిక్ష విధించబడినప్పుడు లేక డిటెన్షన్‌క్రింది 48 గంటలు కస్టడీలోవుంచబడినప్పుడు అట్టి తేదీ నుండి సస్పెన్షన్‌లో వుంచబడినట్లు పరిగణిస్తారు. సస్పెన్షన్ కాలములో ఎఫ్ఆర్-53 ననుసరించి అర్థజీతపు సెలవు కాలపు జీతమునకు సమానంగా సబ్సిస్టెన్సు అలవెన్సును యిస్తారు. 6 నెలల తర్వాత దానిని 50% పెంచడంగాని, తగ్గించడంగాని చేయవచ్చును. నియామకాధికారికి పై అధికారి తన సమీక్షానంతరం దానిని కొనసాగించడం గాని, తగ్గించడంగాని చేయవచ్చును. నియామకాధికారికి పై అధికారి తన సమీక్షానంతరం దానిని కొనసాగించవచ్చు. విచారణలో నుండగా సస్పెన్షన్ శిక్షా చర్యగాదు.పాఠిక్షక నిర్ధోషి అని తేలితే సబ్సిస్టెన్స్ అలవెన్సుకు తగ్గకుండా జీతం నిర్ణయం చేయవచ్చు.

**అప్పీలు (Appeal) :** సస్పెన్షన్‌లో వుంచబడిన లేక విధించబడిన శిక్ష అన్యాయమైనదిగా భావించినప్పుడు యీ నిబంధన యొక్క అనుబంధములో చూపబడిన సంబంధిత అప్పిలేట్ అధికారికి మూడు నెలల గడువులోగా అప్పీలు చేసుకొనవచ్చు. చివరిగా ప్రభుత్వమునకు అప్పీలు చేసుకొనవచ్చు.

# టిఎ నిబంధనలు

జిఓ ఎంఎస్ సం.129 ఆర్థిక, తేది.17.04.2010 | జిఓ ఎంఎస్ సం.128 ఆర్థిక, తేది. 17.04.2010

| గ్రేడు | స్కేలు | టూరు సందర్భంగా | | | | | బదిలీ సందర్భంగా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | డిఎ | | లాడ్జింగు ఛార్జి (రూ.లలో) | | | రైలు తరగతి | ప్యాకింగ్ & అన్ ప్యాకింగ్ ఛార్జి (రూ. లలో) | | మైలేజీ రేటు |
| | | రాష్ట్రంలో | రాష్ట్రం బయట | హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో | ఢిల్లీ, ముంబై, చెన్నై కోలకత్తా, బెంగుళూరు నగరాలలో | ఇతర పట్టణాలు | | జోన్ లోపల | జోన్ బయట | |
| I | 25600-50560 ఆపైన | 300 | 400 | 750 | 875 | 500 | 1వ తరగతి | 500<br>500 | 1000<br>1000 | 6-00 |
| II | 13660-38570 నుండి 23650-49360 | 200 | 300 | 450 | 525 | 300 | 1వ తరగతి | 300<br>300 | 600<br>600 | 4-50 |
| III | ఇతర ఉద్యోగులు | 150 | 200 | 300 | 350 | 200 | 2వ తరగతి | 200<br>200 | 400<br>400 | 4-00 |

**గమనిక :**

1. స్కేలును బట్టి ఉద్యోగులు గ్రేడులుగా విభజించబడ్డారు.
2. టిఏ చెల్లింపుకు ఉద్యోగి పోస్టు యొక్క ఒరిజినల్ స్కేలు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడుతుంది. 6/12/18/24 స్కేళ్లు పరిగణన లోనికి తీసుకోబడవు. (టూరు మరియు బదిలీ రైలు ఫస్ట్ క్లాస్ సందర్భంగా కూడ)
3. ప్రధాన కేంద్రము నుండి బయలు దేరిన తదుపరి 12 గంటలు, ఆపై కాలానికి పూర్తి డిఏ,6 గం॥లపైన,12 గం.లోపల సగము డిఏ ఇస్తారు. 6గం.లకు తగ్గితే డిఏ రాదు.
4. రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, వరంగల్, హైదరాబాద్ పట్టణాలలో మకాం చేసిన వారికి లాడ్జింగ్ చార్జీలు పై రేట్ల ప్రకారం యిస్తారు. అయితే డిఏలో 25% తగ్గిస్తారు.
5. రాష్ట్రేతర ప్రాంతాలకు పోతే ఆయా రేట్ల ప్రకారం ఆ పట్టణ తరగతి లాడ్జింగ్ చార్జి ఇస్తారు. వారికి కూడా 25% డిఏ తగ్గిస్తారు.
6. ఢిల్లీ, ముంబై, కోలకతా, చెన్నై, బెంగుళూరులలో మకాం చేసిన వారికి సాధారణ రేటుకంటే 75% అదనపు లాడ్జింగ్ చార్జీలు యిస్తారు.
7. మొదటి తరగతి రైలు ప్రయాణమునకు అర్హతగల వారు ఎసి చైర్‌కార్,ఎసి టూటైర్ స్లీపర్ లేక ఎసి త్రీ-టైర్ స్లీపర్‌లో నైనా ప్రయాణము చేయవచ్చును.
8. ఢిల్లీ మరియు రాష్ట్రేతర ప్రాంతాలలో మకాం చేసినప్పుడు టాక్సీ లేక ఆటో చార్జీ రైల్వే స్టేషను నుండి బసచేయు స్థల మునకు రాను పోను ఇవ్వబడును.
9. స్వంత మోటారు కారుకు ప్రతి కి.మీ. 10/-ల చొప్పున, స్కూటర్ ప్రతి కి.మీ. - 4/-లు మైలేజ్ అలెవెన్సులు యివ్వబడును.
10. 8 కి.మీ. నుండి 32 కి.మీ. వరకు ప్రయాణము చేయువారికి పై రేటు ప్రకారం మైలేజి ఒక రోజు డిఏకి మించకుండా యివ్వబడును.
11. 32 కి.మీ. మించి ప్రయాణము చేయువారికి మైలేజి మరియు డిఏ యివ్వబడును.
12. ఉద్యోగి కోరికపై బదిలీ జరిగినచో టిఏ, డిఏ లు ఇవ్వరు.
13. రోడ్డు ప్రయాణంలో స్వంతానికి రెండు, ముగ్గురు కుటుంబ సభ్యులు వరకు ఒక మైలేజి, ఆపై నున్నవారికి మరొక మైలేజి యిస్తాం.

# లీవ్ ట్రావెల్ కన్సెషన్
## LEAVE TRAVEL CONCESSION

ప్రభుత్వ ఉద్యోగి సెలవుపై అతని కుటుంబముతో కలసి ఉద్యోగ ప్రదేశము (హెడ్ క్వార్టర్) నుండి స్వస్థలము (హోంటౌన్)నకు గాని, రాష్ట్రములోని ఏ ప్రదేశమునకైనాగాని వెళ్ళివచ్చుటకు అగు ప్రయాణ ఖర్చులను చెల్లించుటనే "లీవ్ ట్రావెల్ కన్సెషన్"**(LTC)** అంటారు. సర్వీస్ మొత్తంలో ఒకసారి బ్లాక్ పీరియడ్‌లోని చివరి రెండు సంవత్సరాల్లో దేశంలోని ఏ ప్రదేశానికైనా వెళ్ళువచ్చుటకు అనుమతించబడింది. (జిఓ. నం. 98 తేది. 21.05.2011)

1. **అర్హత :** 5 సం॥ల కనీస సర్వీసుగల టెంపరరీ ఉద్యోగులతో సహా ఉద్యోగులతో సహా అర్హులు. కంటిజెంట్ సిబ్బంది, పార్ట్‌టైమ్ ఉద్యోగులు దీనికి అర్హులు కారు.
2. **స్వస్థలం (Home Town):** ఉద్యోగి జన్మస్థలం లేదా అతని తల్లిదండ్రులు, దగ్గర బంధువులు నివసించు స్థలము లేదా ఉద్యోగి స్థిరాస్థి కలిగియున్న స్థలము, ఉద్యోగములో చేరకముందు నివాసమున్న స్థలము స్వస్థలముగా పరిగణించబడుతుంది. ఉద్యోగి తాను మొదటిసారిగా ఎల్‌టిసి వాడుకొనే ముందు స్వస్థలము ధృవీకరిస్తూ నిర్ణీత ఫారంలో డిక్లరేషన్ ఇవ్వాలి.దానిని కంట్రోలింగ్ అధికారి అప్రూవ్ చేసి కార్యాలయాధిపతి **(Head of Office)**కి పంపినచో, వారు దానిని సర్వీసు రిజిష్టరులో నమోదు చేస్తారు. ఉపాధ్యాయులకు ఎంఇఓ / ప్రధానోపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులకు డివైఇఓ నమోదు చేయాలి. ఈ డిక్లరేషన్‌ను సర్వీస్ మొత్తంలో ఒకసారి మార్చుకోవచ్చు.
3. **కుటుంబం:** టిఏ నిబంధనలలో నిర్వచించబడిన కుటుంబమే దీనికి కూడా వర్తిస్తుంది. ఉద్యోగి, అతని కుటుంబము వేర్వేరుగాని, కలిసిగాని ఎల్‌టిసి వాడుకొనవచ్చును. ఉద్యోగి కుటుంబము వేరే చోట నివాసముంటూఈ సౌకర్యం ఉపయోగించు కొనకపోతే అట్టి ఉద్యోగి స్వస్థలము వెళ్ళి వచ్చుటకు ఎల్‌టిసి వాడుకొనవచ్చును. భార్యా,భర్తలు కలసి వాడుకొనేప్పుడు ఒక్కరే ఎల్‌టిసి అర్హులు. కుటుంబ సభ్యులు ఒక బ్లాక్ పీరియడ్‌లో ఒకసారి మాత్రమే ఎల్‌టిసికి అర్హులు. ఈ సౌకర్యం సంతానంలో ఇద్దరికే పరిమితం చేయబడింది.
4. **బ్లాక్ పీరియడ్:** ప్రతి 4 సం॥ల కాలము ఒక బ్లాక్ పీరియడ్‌గా పరిగణించబడుతుంది. మొదటి రెండు సంవత్సరముల నందు స్వస్థలము పోవుటకు, తదుపరి రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ఏ ప్రదేశమునకైనా గాని, లేక హోంటౌన్‌కుగాని, సర్వీస్ మొత్తంలో ఒకసారి దేశంలో ఏ ప్రదేశానికైనా వెళ్ళి వచ్చుటకు ఎల్‌టిసిని వినిగియోంచుకొనవచ్చును.
5. **తీసుకోవలసిన సెలవు :** క్యాజువల్ లీవుగాని, లేక అర్హతగల ఏ ఇతర సెలవుగాని పెట్టుకొని వెళ్ళాలి. ప్రభుత్వ సెలవు దినాలతో కలిపిగాని, కలపకుండా కాని వినియోగించుకోవచ్చు. కాని కేవలం ప్రభుత్వ సెలవుల్లో మాత్రమే వినియోగించుకోవటానికి వీలులేదు. అర్హతగల సెలవు మంజూరు చేయు అధికారి నుండి ఎల్‌టిసి వాడుకొనుటకు ముందస్తు పర్మిషన్ పొందాలి. వెకేషన్ డిపార్టుమెంటుకు చెందినవారు వెకేషన్‌లో కూడా ఈ సౌకర్యం వాడుకొనవచ్చును.
6. **అడ్వాన్సు:** ఎల్‌టిసి పై వెళ్ళి వచ్చుటకుగాను అంచనా వేయబడిన మొత్తం ఖర్చులో 80 శాతం వరకు అడ్వాన్సుగా పొందవచ్చు. మిగిలినది ప్రయాణం పూర్తి చేసివచ్చి ఫైనల్ బిల్లు సమర్పించిన తర్వాత చెల్లిస్తారు.
7. **చెల్లింపబడే మొత్తం :** మొదటి 2 సం॥లలో స్వస్థలమునకు వెళ్ళినప్పుడు గాని రెండవ బ్లాక్ పీరియడ్‌లో రాష్ట్రంలోని ఏ చోటుకైనను వెళ్ళునప్పుడుగాని పూర్తి దూరమునకు చెల్లింపు ఉండును. ఇతర రాష్ట్రములలో స్వస్థలముగలవారు ఉద్యోగం చేయు స్థలం నుండి మన రాష్ట్ర సరిహద్దు వరకు గల దూరమునకు మాత్రమే చెల్లింపు వుంటుంది. రైలు మార్గముండి, ఏ ఇతర వాహనముపై ప్రయాణించినను, దగ్గరి రైలు మార్గము ద్వారా ప్రయాణం చేసినప్పుడు అయ్యేడి చార్జీలను (టిఏ నిబంధనల మేరకు)చెల్లిస్తారు. రైలు మార్గం లేనిచో బస్ (అర్హతను బట్టి డీలక్సు సర్వీసు వరకు) చార్జీలను చెల్లిస్తారు.దేశంలోని ఏ ప్రదేశానికైనా వెల్లే సందర్భంలో ప్రయాణ దూరం 3500 కి.మీ., క్లెయిమ్ మొత్తం `12500/-లు గరిష్ఠంగా అనుమతిస్తారు.
8. **క్లెయిమ్ చేయుట :** ఎల్‌టిసి మొత్తమును క్లెయిమ్ చేయునప్పుడు టిఏ బిల్లునకు టిక్కెట్లను గాని, క్యాష్ రశీదుగాని, స్వంత డిక్లరేషన్‌గాని, బస్సు టికెట్లుగాని జత పరచవలెను. తిరుగు ప్రయాణం పూర్తి అయిన 30 రోజులలోగా బిల్లును పంపుకోవాలి. లేనిచో 15 శాతం కోత విధించబడుతుంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఎంఇఓ, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులకు ఉపవిద్యాశాధికారి మంజూరు అధికారిగా ఉంటారు.